రాజీవ్ యువ వికాస పథకానికి..

యువత దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి బట్టి

వీసీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, మార్చి 31: రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా నాగర్‌కర్నూల్ నుంచి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఈనెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయలలోపు రుణానికి వంద శాతం మాఫీ, రూ.లక్ష రుణానికి 90 శాతం మాఫీ, రూ.1 లక్ష నుంచి 2 లక్షల వరకు 80శాతం రాయితీ, రూ.2 లక్షల నుంచి 4 లక్షల రుణానికి 70శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలలోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.2 లక్షలలోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీఈవో కార్యాలయాల్లో అందించాలన్నారు. వీసీలో కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మొత్తంలో యువత దరఖాస్తు చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రికా ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణస్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించామని మంత్రికి వివరించారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధూంధాం

బొమ్మనపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అచ్చంపేటరూరల్, మార్చి 31: మండలంలోని బొమ్మనపల్లిలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధూందాం వేడుకలను నిర్వహించారు. అంతకుముందు గ్రామ కూడలిలో జెండా ఆవిష్కరణ చేసి నాయకులు గ్రామంలో డప్పులతో దండోరా కొడుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాశీం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మొదటినుంచి మాదిగల పక్షన నిలబడి అసెంబ్లీతో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చిందని దాంతో మిగతా రాజకీయ పార్టీలో చలనం వచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి సాంబన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

కల్వకుర్తి రూరల్, మార్చి 31: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయానికి దైవ దర్శనానికి వచ్చిన మహిళను గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దైవ దర్శనానికి వచ్చిన మహిళను గ్యాంగ్ రేప్ చేయడం చాలా దారుణమన్నారు. ఈ సంఘటనలో ఆరుగురు నిందితులని అదుపులోకి తీసుకున్నారని మిగిలిన ఇద్దరిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పరశురాములు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

బల్మూరులో ఎద్దుల బండలాగుడు పోటీలు

బల్మూరు, మార్చి 31: మండల కేంద్రంలోని ఉగాది పండగ సందర్భంగా గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 8వేలు రాజు, ద్వితీయ బహుమతి రూ.4వేలు రాములు, తృతీయ బహుమతి రూ. 3వేలు రాంబాబుకు నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, మల్లయ్య, రాములు, లక్ష్మయ్య, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

- ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, అధికారుల శుభాకాంక్షలు

ప్రార్థనలో పాల్గొన్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్ రూరల్, మార్చి 31: పట్టణం సమీపంలోని సోమవారం కొనసాగిన ఖాదర్ పాషా ఈద్గాలో రంజాన్ సామూహిక ప్రార్థనలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ ఎంతో పవిత్ర మైనది, అల్లా దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, నర్సింహారావు, రహీంపాషా, నయీం, హన్మంత్ నాయక్ ఖాదర్, బోయ సత్యం పాల్గొన్నారు.

ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి జూపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లాలో సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలు, మసీదులకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈదుల్ ఫితర్ సందర్భంగా రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యువకులు ఈద్గాల వద్దకు చేరుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులు మాట్లాడుతూ.. పండుగలు సోదరభావంతోపాటు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోని ఈద్గా వద్ద ముస్లింలకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శశిధర్‌రెడ్డి, బీఎస్పీ నాయకులుతోపాటు పలు పక్షాల నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తిమ్మాజిపేట మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బిజినేపల్లి మండలంలో ఈద్గాల వద్ద బీఆర్ఎస్ నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చారకొండ మండలంలోని పండగ సందర్భంగా పలు పక్షాల నేతలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తాఫ ఫుజ్జు, షేక్ సలీం, బాలే మియా, బురానుద్దీన్, ఖలీల్ పాల్గొన్నారు. బల్మూరు మండలంలోని రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గల వద్ద ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కోడేరు మండలంలోని ఎత్తం, రాజాపూర్ తదితర గ్రామాల్లో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ అబ్దుల్‌కరీం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్తాక్, సుల్తాన్, నయూం, యహియాఖాన్, షఫీ, నిరంజన్ పాల్గొన్నారు.

కొల్లాపూర్ పట్టణంలోని ఖాదర్ బాషా దర్గా వద్ద కొనసాగిన రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాటం జంబులయ్య శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖాదర్ పాష, పట్టణ మాజీ కౌన్సిలర్ కృష్ణ మూర్తి, పుట్టపాగ నాగరాజు, కురుమయ్య పాల్గొన్నారు.

వెల్దండ మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మత గురువులతో కలిసి ఈద్గాల వద్ద వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హామీద్, యాకూబ్, రషీద్, ఖాజా, ఖలీల్, షమీర్‌బాబా, జాహంగీర్ పాల్గొన్నారు.

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, మార్చి 31

నాగర్‌కర్నూల్ ఈద్గా వద్ద ముస్లింలతో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన

వెల్దండ, మార్చి 31: వక్ఫ్ బిల్లు పరిరక్షణకు ముస్లింలు నడుంబిగించాలని మండల ముస్లిం నాయకులు ఎండీ గౌస్‌ద్దీన్ అన్నారు. ఆదివారం మండలంలో ముస్లింలు కేంద్ర ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు పెట్టాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మండలం కొత్రలో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను, ఆస్తులను ప్రభుత్వపరం చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఖాజా, ఖలీల్, షమీర్ బాబు, జాహంగీర్, అఖీల్, బాసిద్, షఫీ, అలీ, జీమీర్, ఖాజా, గఫూర్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు..

కల్వకుర్తి రూరల్, మార్చి31: మండలంలోని మార్చాల, జీడిపల్లి, తోటపల్లి, ఎల్లికల్, ఎల్లికట్ట, రఘుపతిపేట, లింగసానిపల్లి, గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో ముస్లింలు రంజాన్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రార్థన అనంతరం ఒకరి కొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని జీడిపల్లికి చెందిన ముస్లింలను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుపుకుంటున్న జైపాల్ యాదవ్

తిమ్మాజిపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లిలో శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్రలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

చారకొండలో..

అమ్రాబాద్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

వెల్దండ మండలం కొత్రలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ముస్లింలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బిజినేపల్లి, మార్చి 31: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపుర్ గ్రామానికి చెందిన బాలపీరు బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయన్నారు. స్థానికులు అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

కల్వకుర్తి రూరల్, మార్చి31: పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సుభాష్‌నగర్ రోడ్‌లో అప్పాజార్‌లో దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో కిరాణ సామాగ్రితోపాటు కంప్యూటర్ సేల్స్, సర్వీస్ దుకాణంలోని సామాగ్రి అగ్నికి ఆహుతులయ్యాయి. వివరాలిలా.. పట్టణంలోని సుభాష్‌నగర్ రోడ్డులో రాఘవేందర్ కిరాణం సామాగ్రి విక్రయిస్తుండగా అతడి సోదరుడు రాకేశ్ కంప్యూటర్ల సేల్స్, సర్వీస్ వ్యాపారం చేసుకుంటు ఉండేవారు. సోమవారం తెల్లవారుజామున మూడు గంటల తర్వాత దుకాణంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పై దుకాణానికి వ్యాపించాయి. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేసేసరికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు. దాదాపు నలభై లక్షల సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతైందని బాధితులు పేర్కొన్నారు.

లైంగికదాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 31 : వివాహిత మహిళపై లైంగికదాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలని కరాటే మాస్టర్ స్వాతి రవి ఆదివారం ప్రకటనలో కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయం దర్శనం కోసం వచ్చిన మహిళపై కొంత మంది యువకులు సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని, అడ్డుకోబోయిన కుటుంబ సభ్యుల కాళ్లు చేతులు కట్టేసి వారిపై దాడి చేసి పరారయ్యారని, అలాంటి వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు.

డిగ్రీ విద్యార్థిని అదృశ్యం

నవాబ్‌పేట, మార్చి 31 : మండలంలోని తిమ్మయ్యపల్లికి చెందిన లావణ్య అనే డిగ్రీ చదివే విద్యార్థి అదృశ్యమైనట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు తిమ్మయ్యపల్లికి చెందిన లావణ్య జిల్లా కేంద్రంలో డిగ్రీ చదువుతోంది. కొంతకాలంగా తిమ్మయ్యపల్లిలోని తన సొంత ఇంట్లో తల్లి మంగమ్మతో కలిసి ఉంటున్నట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 26వ తేదీన విద్యార్థి తల్లి మంగమ్మ తన రెండో కూతురు వద్దకు వెళ్లింది. ఈనెల 29వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా.. లావణ్య ఇంట్లో లేదని ఎస్సై పేర్కొన్నారు. ఆమె తల్లి బంధువుల ఇండ్లలో, తెలిసిన వారితో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని, అదే గ్రామానికి చెందిన ఎల్గరి నరేశ్ అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి భూమి పూజ

చారకొండ, మార్చి 31: మండలంలోని గోకారంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు సోమవారం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆయన ఆశయసాధకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోయూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోకారంలో విగ్రహానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

వక్ఫ్ భూములపై కేంద్రం వైఖరి మార్చుకోవాలి

- బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు సాధిక్

భూత్పూర్, మార్చి 31 : వక్ఫ్‌బోర్డు భూములపై కేంద్రం అనుసరిస్తు వైఖరి సరైందికాదని బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు సాధిక్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేషనల్ మైనార్టీ అసోసియేషన్ పిలుపు మేరకు రంజాన్ వేడుకల్లో నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేస్తునట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వాధాన అమలైతే ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తులు, ఖబ్రస్థాన్‌లు ఇతరత్ర ఆస్తులపై కేంద్రం అజమాయిషీ నడుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ముస్లింలు మేల్కొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణ గౌడ్, మురళీధర్ గౌడ్, నాయకులు అబూబాకర్, ఖదీర్, అఫ్సర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు సాధిక్

నేషనల్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 31 : ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఈనెల 31 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న 53వ జాతీయస్థాయి సీనియర్ బాలికల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన గిరిజా తెలంగాణ జట్టుకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజనీకాంత్, సెక్రటరీ జీయా యొద్దీన్, హమ్మద్, కోచ్ ప్రదీప్, ప్రణవ్ అభినందించారు. జాతీయస్థాయి పోటీలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

గిరిజ

బీటీ రోడ్డు వేయాలి..

బల్మూరు, మార్చి26: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ రోడ్లను బీటీరోడ్లుగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి ప్రధానరోడ్ల నుంచి ప్రయాణం చేయడానికి మార్గాలు ఉన్నాయి. గతకొన్ని సంవత్సరాలుగా కలగానే మిగిలిపోతున్నాయి. గోదల్-తుమ్మెన్ పేట ప్రధాన రోడ్డు నుంచి గ్రామానికి కేవలం ఓ కిలోమీటర్ దూరం మాత్రమే మట్టి రోడ్డు ఉంది. ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్తులు, యువకులు వాపోతున్నారు. అదేవిధంగా చెన్నారం-కొండాపల్లి ప్రధాన రహదారి నుంచి కేవలం 2.5 కిలోమీటర్ల దూరం మట్టి లింక్‌రోడ్డు ఉంది. కానుగులవాగు నుంచి గ్రామానికి ప్రయాణం చేయడానికి ఇది మరోమార్గం. గ్రామానికి ఉన్న రెండు ప్రధాన రహదారులను బీటీరోడ్లుగా మారుస్తే అచ్చంపేట, బల్మూరు తదితర గ్రామాలకు ప్రయాణం చేయాలనికి దూరం తగ్గుతుందన్నారు. తుమ్మెన్ పేట- జినుకుంటమట్టి రోడ్డు, నాగర్‌కర్నూల్-అచ్చంపేట ప్రధాన రోడ్డు నుంచి ఇప్పకుంటకు, ఇప్పకుంట నుంచి మర్రిపల్లి, ఉప్పర్‌పల్లి మట్టి రోడ్లు, గట్టు తుమ్మెన్ నుంచి చెన్నారం-రామాజీపల్లి- వీరంరాజుపల్లి గ్రామాలకు ఉన్న లింక్ మట్టి రోడ్లు వెంటనే బీటీగా తయారు చేయాలన్నారు. బీటీ రోడ్లు వేసి ఆర్టీసీ బస్సును ప్రారంభించాలని ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ వివిధ ఉన్నత అధికారులను కోరుతున్నారు.

కొత్తపల్లి గ్రామ ప్రధాన మట్టిరోడ్డు ఇలా..

రేపు మెగా జాబ్ మేళా

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 31: జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 2వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరుగతుందని, అనేక ప్రముఖ కంపెనీ ఇందులో పాల్గొననున్నట్లు తెలిపారు. బీటెక్, డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలని, ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు మేళా ప్రారంభమవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో హెటిరో, మెడ్ ప్లస్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి అనేక కంపెనీలు పాల్గొననున్నాయని, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్..

వెల్దండ, మార్చి 31: జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందుకు సాగుతున్నారని సీనియర్ స్వేరోస్ నాయకుడు దుబ్బ నాగేశ్ అన్నారు. ఈ నెల 13న తలకొండపల్లిలో నిర్వహించే భీం దీక్ష ముగింపు సభ గోడ పత్రికలను ఆదివారం అంబేద్కర్ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 15న నేల కొండపల్లిలో ప్రారంభమైన బీమ్ దీక్ష ఏప్రిల్ 13న ముగించనుందన్నారు. ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున తరలిరావాలన్నారు. నాయకులు రామస్వామి, వెంకటయ్య, ప్రభాకర్, నాగయ్య, శ్రీను, భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శేరి అప్పారెడ్డిపల్లి వాసికి ఉగాది పురస్కారం

కవి రాంచందర్‌జీ

చారకొండ, మార్చి 31: మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లికి చెందిన కవి అధ్యాపకుడు డాక్టర్ రాంచందర్‌జీకి ఉగాది పురస్కారం అవార్డు అందుకున్నట్లు ఆయన సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు ఆయనను అభినందించారు.

అలరించిన కబడ్డీ పోటీలు

పెద్దకొత్తపల్లి, మార్చి 31: మండలంలోని మరికల్, వెన్నచర్ల గ్రామాల్లో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు క్రీడాకారులను, గ్రామస్తులను అలరించాయి. రెండురోజుల పాటు కొనసాగిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి సోమవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడారు.. ప్రస్తుత ఒత్తిడితో కూడిన జీవన విధానంలో క్రీడలు అనేవి చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దల తోపాటు తదిరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న నాయకులు

గ్రూప్-1 ర్యాంకర్‌ను సన్మానించిన ముదిరాజ్ సంఘం

కల్వకుర్తి, మార్చి 31: గ్రూప్ వన్ ఫలితాల్లో 45వ ర్యాంక్ సాధించిన డాక్టర్ సాహితినీ సోమవారం పట్టణంలో ముదిరాజ్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కల్వకుర్తికి చెందిన ఉపాధ్యాయ దంపతులు వెంకట్ రమణ, రాజ్యలత కూతురైన సాహితీ గ్రూప్ వన్ పరీక్షల్లో ప్రతిభ కనబ్చింది. ముదిరాజ్ సంఘ నాయకులు సాహితి ఇంటికి వెళ్లి ఆమెను అభినందిస్తూ సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు కరెంట్ రాజు, సుధాకర్, రామకృష్ణ, ఉదయ భాస్కర్, రాజేంద్రకుమార్, శ్రీను, రమేశ్, శివప్రసాద్, జనార్ధన్, రాజేందర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ర్యాంకర్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘ నాయకులు